# జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

JAI BHEEM TV
GROUP OF ORGANISATIONS
01. Jai Bheem Telugu Daily News paper
02. Jai Bheem Enterprises
03. Jai Bheem Outsourcing Agency
04. Jai Bheem Payback to Society
05. SC Journalist Welfare Society
06. Jai Bheem Marraige Burao
07. Jai Bheem Business Development
08. Jai Bheem TV Puraskar Award
09. Jai Bheem Chitfund
10. Jai Bheem Dhalam Sena
11. South India Journalist Union

సంపుటి - 07 | సంచిక 192 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 12, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 192 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 12, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5


పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# సమాజం మేల్కొలుపులో..
# సాహసవంతుడు





హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-

నేటి సమాజంలో నిలదొక్కుకోవాలంటే గడ్డు పరిస్థితిలను ఎదుర్కొని తీరాల్సిందేనని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.అసాంఘిక శక్తులతో పోరాటాలు చేస్తూ ముందుకు సాగడం ఎంత కష్టతరమో జై భీమ్ సంస్థలో కొంతకాలం పాటుగా పనిచేస్తే సులవుగా తెలిసిపోతుందన్నారు.సమాజంలో ఎంత నిజాయితీగా బ్రతికితే అంత తీవ్రంగా అణచివేయబడుతున్నారని గుర్తు చేశారు.సమాజ హితవు కొరకు జీవించడం అనేది కొంతమంది జీవిత లక్ష్యాలుగా పెట్టుకుంటారని అందులో చాలా తక్కువ మంది చివరి

- మిగతా 2లో..

- విరోచిత పోరాటాలకు వెన్నుముకలాంటోడు
- ఆశయ సాధనలో అద్భుత త్యాగధనుడు
- పేదల పక్షాన నిలబడాలంటే అంతుచిక్కని ఆత్మ గౌరవంతో పాటు కొండంత గుండె ధైర్యం ఉండాలి
- అలుపెరుగని పోరాటాలలో అంతుచుక్కని అసాధ్యుడు
- అంబేద్కర్ ఆశయ లక్ష్యసాధనలో లక్షణమైన గుణాన్ని ప్రదర్శిస్తున్నారు
- కోట్ల మంది గొంతుకగా వెలుగొందుతున్నాడు
- భారత రాజ్యాంగం అంటే ప్రాణంగా ప్రజాస్వామ్యం అంటే ఊపిరిగా జీవిస్తున్నాడు
- ప్రజాస్వామ్యాన్ని గౌరవించడంలో మనోనికి మనోడే సాటి
- అట్టడుగు కులంలో ఆణిముత్యం లాంటోడు
- శ్రమల్లో పడ్డ దెబ్బలు దేశానికి ప్రాతినిధ్యం వహించేలా చేశాయి
- రాజ్యాంగ రక్షణలో ప్రత్యేకంగా నిలవడం కోసం పరితపిస్తున్నాడు
- ఊరు పేరు చిన్నదైనా ఢిల్లీ అంచుల వరకు చేరుస్తున్నాడు
- మతాల ముసుగులోని దాడులను ముందుండి ఎదుర్కొంటున్నాడు
- ప్రభుత్వాలు చేసే మంచిని పొగుడుతూ చెడును విమర్శిస్తున్నాడు
- నేడు జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం
- డాక్టర్ బరిగెల శివ






## రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

మెట్రో ఫేజ్-2 ను వెంటనే ఆమోదించాలి

వివిధ ప్రాజెక్టులపై ప్రధానితో సిఎం చర్చలు

ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి

2



## డీజీపీ సి.వి. ఆనంద్‌ను కలిసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



2

## గురుకుల విద్యలో మరో విప్లవాత్మక అడుగు

6

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

## రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం

మంత్రి పొంగులేటి



3



## మరువలేని మధురమైన జ్ఞాపకం

చిరకాలం గుర్తుండిపోయే చిరస్మరణీయమైన అభిమానం

అక్క బావ అల్లుడికి ప్రత్యేక ధన్యవాదాలు

ఆత్మీయతకు నిలువెత్తు నిదర్శనం

బాధ్యతను పెంచే ప్రతిరూపమే నా సోదరీ అభిమానం

డిఆర్డిఓ కౌసల్యదేవి కుటుంబసమేతంగా ఘనంగా నిర్వహి

డాక్టర్ బరిగెల శివ జన్మదిన వేడుకలు

3

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# డీజీపీ సి.వి. ఆనంద్‌ను కలిసిన పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ

**హైద్రాబాద్, 11 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ఇటీవల తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా బాధ్యతలు చేపట్టిన సి.వి. ఆనంద్‌ను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత మంద కృష్ణ మాదిగ గురువారం హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ డీజీపీ సి.వి. ఆనంద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు శాఖలో విశేష అనుభవం కలిగిన సి.వి. ఆనంద్ తెలంగాణ రాష్ట్ర డీజీపీగా నియమితులు కావడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. సమావేశం సందర్భంగా ఎమ్మార్పీఎస్ తొలి దశ ఉద్యమం జరుగుతున్న సమయంలో బషీర్‌బాగ్ చౌరస్తాలో పోలీసు అధికారిగా విధులు నిర్వహించిన సందర్భాలను సి.వి. ఆనంద్ గుర్తు చేసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంలో డీజీపీ సి.వి. ఆనంద్ నాయకత్వం కీలకంగా ఉంటుందని మంద కృష్ణ మాదిగ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జాతీయ నేత తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా. గోవిందు నరేష్ మాదిగ, ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్, సినీ దర్శకుడు ప్రేమ్ రాజ్, ఎంఎస్ఎఫ్ నేత బైరపోగు శివకుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం సహకరించాలి

**మెట్రో ఫేజ్-2 ను వెంటనే ఆమోదించాలి**

**వివిధ ప్రాజెక్టులపై ప్రధానితో సిఎం చర్చలు**

**ప్రధాని నరేంద్ర మోడీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి**

**న్యూఢిల్లీ, జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ రాష్ట్రానికి కీలకమైన పలు మౌలిక వసతుల ప్రాజెక్టులపై కేంద్రం సహకారం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. సాగు, తాగునీటి అవసరాల దృష్ట్యా గోదావరి జలాలను సమర్థంగా వినియోగించుకునేలా మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అవసరాలకు గోదావరి జలాల వినియోగం అత్యంత ముఖ్యమని వివరించారు. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్–2 విస్తరణ ప్రతిపాదనలను ఆమోదించాలని కూడా ప్రధానికి సీఎం విజ్ఞప్తి చేశారు. ఫేజ్–2లో 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల మెట్రో విస్తరణకు 38,595 కోట్ల ప్రతిపాదనలు సమర్పించినట్టు వివరించారు. ఈ ప్రాజెక్టును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్‌గా మంజూరు చేయాలని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్ పనులకు వెంటనే ఆమోదం తెలపాలని ముఖ్యమంత్రి కోరారు. ఉత్తర భాగంలో భూసేకరణ ఖర్చులో 50 శాతం వాటా భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అంగీకరించిందని, ఎన్‌హెచ్‌ఏఐకి 626 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. ఉత్తర భాగానికి సంబంధించి 90 శాతానికి పైగా భూసేకరణ అవార్డు పూర్తయిందని ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ట్రిపుల్ ఆర్‌లో దక్షిణ భాగం నిర్మాణం కూడా అంతే కీలకమని ముఖ్యమంత్రి వివరించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు దక్షిణ కారిడార్ నిర్మాణం పూర్తయితే హైదరాబాద్ చుట్టూ రవాణా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని తెలిపారు. దక్షిణ భాగానికి సంబంధించిన అలైన్‌మెంట్ మ్యాపులు, హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ నోటిఫికేషన్లను ఇప్పటికే కేంద్ర రోడ్డు రవాణా శాఖకు అందించామని చెప్పారు. ఉత్తర, దక్షిణ కారిడార్లను ఒకేసారి ఆమోదించి అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ల్గదరాబాద్?అమరావతి?బందర్ పోర్ట్ ఎక్స్‌ప్రెస్‌వేకు కేంద్రం అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నుంచి అమరావతి విదుగా బందర్ పోర్టును కలిపే 12 లేన్ ఎక్స్‌ప్రెస్‌వే తెలంగాణకు వ్యూహాత్మకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. 120 మీటర్ల రైట్ ఆఫ్ వే తో ప్రతిపాదించిన ఈ హైవే ద్వారా సముద్ర తీరం లేని తెలంగాణకు పోర్ట్ కనెక్టివిటీ లభిస్తుందని వివరించారు. ఫార్మా, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల ఎగుమతులకు ఇది కీలక మార్గంగా నిలుస్తుందని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ పనులను ప్రారంభించాలన్న అంశాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రధానంగా ప్రస్తావించారు. ఇప్పటికే అవసరమైన భూసేకరణ పూర్తిచేసి ఎయిర్ పోర్ట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. వరంగల్ ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ పారిశ్రామిక, విద్యా, పర్యాటక రంగాలకు మరింత లబ్ది చేకూరుతుందని అన్నారు. హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాలని కోరారు. ఐఐఎంకు అవసరమయ్యే 200 ఎకరాల స్థలం కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. తెలంగాణలో ఇప్పటికే ఐఐటీ, ఐఐఐటీ, నల్సార్, టీఐఎఫ్ఆర్ వంటి ప్రముఖ జాతీయ విద్యాసంస్థలున్నాయని, ఐఐఎం ఏర్పాటు చేస్తే నూతన విద్యావిధానం–2020 ఆశించిన లక్ష్యం కూడా నెరవేరుతుందని ప్రస్తావించారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**రంగోలి మహిళలకు బహుమతి ప్రదానంలో పొన్నం మంజుల**

**కరీంనగర్, జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

మహిళలు పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్నం మంజుల అన్నారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని రైతు వేదికలో జనవరిలో జరిగిన రంగోలి కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కుటీర పరిశ్రమలను నెలకొల్పి ఉపాధిని పొందే అవకాశం పొందవచ్చని అన్నారు. ప్రభుత్వం ద్వారా మహిళలకు రాయితీతో కూడిన రుణాలను అందజేస్తున్నట్లు చెప్పారు. మహిళలు ఐకెపి సంఘాల ద్వారా పొదుపులు చేసుకొని వడ్డీ లేని రుణాలను పొందవచ్చునీ అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తహసీల్దార్ ముద్దసాని రమేష్, సర్పంచ్ ఆకవరం భవాని, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్, సెర్ప్ ఏపిఎం రజిత, విజయలక్ష్మి మండల సమాఖ్య పాలకవర్గ సభ్యులు రజిత, అరుణ, స్వప్న, సీసీలు రాజేశం, సత్యనారాయణ, వెంకటేష్, రమేష్, వీవోఏలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# టూవీలర్‌ను ఢీకొన్న ట్యాంకర్

**ఇద్దరికి తీవ్ర గాయాలు**

నిజామాబాద్ : ట్యాంకర్ బైక్ ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన సిరికొండ మండల కేంద్రంలోని హుస్సేన్ నగర్ వెళ్లే దారిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. సిరికొండ వైపు నుంచి వస్తున్న ట్యాంకర్ తుంపల్లి వైపు నుండి బైక్ పై సిరికొండ వెళ్తున్న తూంపల్లి గ్రామానికి చెందిన సాయిలు, అశోక్ ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ఘటనలోబైక్‌పై ఉన్న సాయిలు, అశోక్ కింద పడడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వారికి చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.

# సమాజం మేలుకొలుపులో సాహసవంతుడు

మొదటి పేజీ తరువాయి

వరకు బలంగా నిలబడగలిగే స్తోమతను సంపాదించుకుంటారని గుర్తు చేశారు.సమాజంలో జరుగుతున్న ఎదురు దాడులను, అణిచివేతలను, అక్రమ నిర్బంధాలను, అసూయ ద్వేషాలను,కలహాలను,జై భీమ్ సంస్థ పై జరుగుతున్న కుళ్ళు రాజకీయాలను, సంఘవిద్రోహ శక్తుల కుట్రలను తట్టుకొని నిలబడడం అనేది మామూలు విషయం కాదని అలాంటి జీవితాన్ని గత 15 సంవత్సరాలుగా అనుభవిస్తూనే ఉన్నందుకు జీవితాన్ని సామాజిక సమాజ నిర్మాణం కొరకు త్యాగం చేసుకోవడంలో గొప్ప అనుభూతిని పొందుతున్నానని గుర్తు చేశారు.జూన్ 12 రాగానే నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను మనస్ఫూర్తిగా గౌరవించుకుంటూ జీవితంలో పడుతున్న బాధలను కష్టాలను ఒక్కసారిగా జ్ఞాపకం చేసుకొని మనోవేదనకు గురవుతుంటానని తెలిపారు.సమాజం కొరకు గొప్ప పనులను చేపడుతూ సమాజం నుండి గొప్ప పేరును ఆశించాలనేదాన్ని బలంగా విశ్వసిస్తానని అందులో భాగంగానే 10 సంవత్సరాలుగా జై భీమ్ సంస్థను నిర్మించుకొని పత్రికా టీవీ రంగాన్ని నడుపుతున్నానని చాలా సందర్భాల్లో నా జీవిత ప్రయాణ అడుగులను గుర్తు చేసుకుంటూ ఆలోచన చేసుకుంటూ ఎన్నోసార్లు ఇబ్బందులు పడ్డానని వాటన్నింటినీ బయటకు చెప్పకుండా నా సంస్థలో పనిచేస్తున్న సిబ్బందికి తెలియజేయకుండా కష్టాలను మాత్రమే నేను భరిస్తూ ఆనందాన్ని, జీవన విధాన అభివృద్ధిని సంస్థలో పనిచేస్తున్న జై భీమ్ కుటుంబ సభ్యులకు అందిస్తున్నందుకు గర్వపడుతున్నాను అన్నారు.సమాజంలో మంచిగా బ్రతికిన చెడుగా బ్రతికిన నిందలు అనేవి తప్పవని ఎలాంటి గడ్డు పరిస్థితులైన ఎదుర్కోగల శక్తి సామర్థ్యాలను సంపాదించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.ప్రతిరోజు ప్రత్యేక కథనాలను సిద్ధపరచుకుంటున్న సందర్భాల్లో జై భీమ్ సంస్థ సమాజం కొరకు ఇంతలా పాటుపడుతుందని ఊహించని గర్వాన్ని ఊహించని అనుభూతిని నాకు తెలియకుండానే పొందుకునే అవకాశాన్ని కల్పించిన నా తల్లిదండ్రులకు భగవంతునికి జన్మత రుణపడి ఉంటానని తెలియజేశారు.నేటి సమాజంలో మంచిని చెడుగా చెడును మంచిగా చిత్రీకరించే పద్ధతులు 90 శాతం పెరిగిపోయాయని వాటన్నిటికీ భిన్నంగా నిలబడుతూ సమకాలిన సమాజంలో సామాజిక సమన్యాయం కోసం పోరాటం చేయడం అనేది కత్తి మీద సాముల లాంటిదని గుర్తు చేస్తూ జర్నలిజంలో ఎదుర్కొంటున్న ఎత్తుపల్లాలు ఆర్థిక ఇబ్బందులు మనిషిలోని మనోధైర్యాన్ని ఎంతలా బలపరుస్తాయో లెక్కలేనని సందర్భాలు ఒంటరిగా కూర్చుండి నాకు నేను ఆలోచనలో పడ్డాను అని అలాంటి సందర్భాలను నా జన్మదినం సందర్భంగా సమాజంతో పంచుకోవడం మేధావులతో పంచుకోవడం రాజకీయ నాయకులతో పంచుకోవడం ప్రభుత్వ ఉన్నత అధికారులతో పంచుకోవడం ఆనందపడుతున్నారు.మనం చేసే మేలు ఎవరు గుర్తించక పోయినా మనకు జరిగే కీడును చూసి ఆనందపడే రోజులలో మనం జీవిస్తున్నందుకు బాధపడాల్సిన అవసరం ఏమీ లేదని మనకు మనమే స్వతహాగా శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు.సమాజంలో చాలామంది గొప్ప గొప్ప వ్యక్తులు అపజయాలలో కెళ్ళి విజయాల వైపు అడుగులు వేసిన వాళ్లేనని అలాంటి వాళ్లను ప్రస్తావించాల్సి వచ్చినప్పుడు రాజకీయ నాయకులైన, సినీ హీరోలైన, ప్రభుత్వ అధికారులైన, రచయితలైన, కవులైన,కళాకారులైన, ఉద్యమకారులైన మేధావులైన ఈ విధంగా ఎవరిని తీసుకున్న ప్రతి ఒక్కరు జీవితాలలో అతికష్టమైన విపత్తులను,అపజయాలను ఎదుర్కొని విజయాలను పొందుకున్న వాళ్లేనని అందులో ఎంతోమందికి విజయాలు వరించిగా,పై స్థాయిలో విజయాల పొందుకున్న తర్వాత సమాజ నిర్మాణం కొరకు సమాజ భాగోగు కొరకు ప్రజాస్వామ్య విలువల కొరకు ఎంతమంది కట్టుబడి నిలబడ్డారో ఊహించలేము గాని కష్ట కాలంలో నుండి విజయాన్ని పొందుకున్న సందర్భాలను జ్ఞాపకం చేసుకుంటూ జీవితాంతం మనం పొందుకున్న విజయాన్ని ఆదర్శవంతంగా నిలపడం కోసం కట్టుబడి ఉండాలన్నది మాత్రం ప్రధాన విజయంగా భావించాల్సి ఉంటుందన్నారు.చాలామంది జీవితాల్లో మొదటగా ఉన్న పరిస్థితులు విజయాలు పొందుకున్న తర్వాత చూడలేమని సాధారణ స్థితి నుండి ఉన్నతమైన స్థితిలోనికి వచ్చాక వ్యక్తులలోనే కాకుండా వ్యక్తిగత జీవితాల్లో కూడా ఎన్నో భిన్నమైన మార్పులను చూస్తూ ఉంటామని అలాంటివన్నీ స్వార్థపరులు కలిగి ఉండే అలవాట్లుగా భావించాల్సి ఉంటుందన్నారు.సమాజంలో మేధావులు బయటకు రావడం శుభసూచకంగా భావిస్తామని తెలుపుతూ మరుగున పడుతున్న రాజకీయాలను ప్రభావితం చేయాలంటే నిజాయితీపరులైన యువత దేశానికి అవసరమని అలాంటి వాళ్ళ కోసం సమాజం ఎంతగానో ప్రయాసపడుతూ ఎదురుచూస్తుందని తెలిపారు. సమాజంలో నిజాయితీగా బ్రతికే ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి జీవిస్తున్న వాళ్లేనని గుర్తించబడతారన్నారు.

**సమాజంలో వ్యక్తిగత ప్రభావం..**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా వ్యక్తుల ప్రభావం చాలా స్వల్పంగా చాలా చిన్నగా కనిపిస్తుందని ఎక్కడైతే సమాజంలో ప్రజాస్వామ్య విలువల కొరకు రాజ్యాంగ రక్షణ కొరకు సమాజ భాగోగుకొరకు ప్రజల శ్రేయస్సు కొరకు ఆత్మగౌరవంతో నిలబడుతూ విరోచితమైన పోరాటాలు చేస్తామో అప్పుడే సమాజంలో కావలసినంత గౌరవాలు పెరుగుతాయని రాత్రికి రాత్రే ఎవరము గొప్పవాళ్ళం కాలేము గాని నిజజీవితంలో నిరంతర పోరాటాలు చేస్తూ సమాజం వైపు నిజాయితీగా నిలబడిన ప్రతి వ్యక్తి గుండె మీద చేయి వేసుకొని గర్వంతో సమాజంలో కావలసినంత గొప్పతనాన్ని,గొప్ప అనుభూతిని,గొప్ప ప్రభావాన్ని తెచ్చుకోగలిగినామని గర్వంగా చెప్పుకోగలమన్నారు.కొన్ని సందర్భాల్లో మన నిజాయితీని చూసి ఓర్వలేని తట్టుకోలేని విష సంస్కృతి కలిగిన వ్యక్తులు శక్తులు కుట్రలు, కుయుక్తులు పన్నుతూ మనల్ని తట్టుకునే శక్తి లేక మానసికంగా శారీరకంగా ఆర్థికంగా నానా రకాల ఇబ్బందులకు గురి చేయడానికి ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తారని వాటన్నిటిని ప్రతినిత్యం గమనిస్తూ ముందుకు సాగాల్సిన అవసరం ఉంటుందని తెలిపారు.ప్రజాస్వామ్యంలో పలుకుబడితో జీవించే వాళ్ళందరూ సమాజంలో అందరి ముందు పరువుగా జీవిస్తున్నామని ప్రలోభాల్లో బ్రతికి పోతారని కానీ ఎవరైతే సమాజ హితవు కొరకు ప్రజాస్వామ్య విలువల కొరకు ప్రజల వైపున నిలబడి జీవిస్తారో వాళ్లు మాత్రమే సమాజాన్ని ఉన్నతమైన స్థితిలో ప్రభావితం చేయగలరని గుర్తు చేశారు.సమాజం మనల్ని గుర్తించిన గుర్తించకపోయిన మనం సమాజం కొరకు చేసే ఏదైతే గొప్ప కార్యక్రమాలు ఉంటాయో వాటిని మధ్యస్థంగా వదిలిపెట్టకుండా కడవరకు కొనసాగిస్తూనే ఉండాలని పిలుపునిచ్చారు.అవసరాల కోసం అవకాశాల కోసం సమాజాన్ని ప్రజాస్వామ్యాన్ని వాడుకోకూడదని కేవలం వ్యక్తిగత స్వార్థాలు కలిగిన వ్యక్తులు గాని శక్తులుగాని సమాజంలో సంఘవిద్రోహశక్తులుగాని ప్రజాస్వామ్యాన్ని వ్యక్తిగత స్వార్థం కోసం వాడుకుంటున్నారనేది బలంగా నమ్మాల్సిన విషయం అన్నారు.ఇతరుల కొరకు మనం చేసే మంచి పనులలో గొప్ప అనుభూతి దొరుకుతుందని జై భీమ్ సంస్థ నిర్మించుకొని 10 సంవత్సరాలలో సుమారుగా 400 మందికి పైగా ఉద్యోగ జీవన ఉపాధిని కల్పిస్తూ వాళ్ల మంచి చెడులు వాళ్ళ బాగోగులు చూసుకుంటూ ఉండడం ఆనందదాయకం అన్నారు.ఎంతో ప్రభావితం చెందిన సమాజంలో జీవిస్తున్న మనం మారుతున్న సమాజాన్ని బట్టి మన వ్యక్తిగత స్వభావాన్ని గాని మన వ్యక్తిగత ఆలోచనలు గాని మన వ్యక్తిగత జీవన విధానాన్ని గాని మన వ్యక్తిగత జీవన శైలిని గాని ఎట్టి పరిస్థితుల్లో మార్చుకోకూడదని సమాజంలో ప్రతి వ్యక్తి నిజాయితీగా బ్రతికే వ్యక్తుల మీద నిందలు, అబండాలు వేస్తూనే ఉంటారని అలాంటి వాళ్ళని ఎప్పుడు పట్టించుకోకుండా సమాజంలో మన గుర్తింపు ఎంతవరకు అభివృద్ధి చెందిందో వాటిని మాత్రమే పరిగణలోనికి తీసుకుంటూ సమాజంలో ఉన్నతమైన ప్రభావాన్ని చూపించగలిగాలని ఆకాంక్షించారు.

**విరోచిత పోరాటాలే విలువనిస్తాయి..**

మనిషి జీవితంలో కష్టకాలం అనేది ఎదురవగానే కృంగిపోవడం మానసికంగా బాధపడడం జీవితంలో ఏదో కోల్పోతున్నామనే భావనను పొందుకుంటూ మనస్థాపానికి గురి కావడం సర్వసాధారణంగా జరిగిపోతాయి గాని వ్యక్తిగత అభివృద్ధిని ఆలోచించకుండా సమాజ అభివృద్ధి కోసం విరోచత పోరాటాలు చేయగలుగుతున్న ప్రతి సందర్భంలో మన విలువ మనకు తెలియకుండానే సమాజంలో పెరిగిపోతాయనేది విశ్వాసనీయంగా నమ్మదగిన విషయం అన్నారు.ప్రజాస్వామ్యంలో అభివృద్ధి చెందిన వ్యక్తులు అందరూ ఆస్తుల కోసం ప్రయాస పడుతున్నాడు తప్ప సమాజంలోని పేదవాడి కొరకు చేయూతనిద్దామనే సోయిలేని జీవితాన్ని కొనసాగిన్నారని గుర్తు చేశారు.ఆకలితో ఉన్న పేదవాళ్ళ కోసం పోరాటం చేయడం,సమాజంలో హక్కులు కోల్పోతున్న పేద ప్రజల తరఫున విరోచిత పోరాటాలు చేయడం,సమాజంలో బలపడిన శక్తుల చేతుల్లో నలిగిపోతున్న అణగారిన వర్గాల కోసం అండగా నిలబడడం జీవితంలో మనం కొనసాగించే విరోచితమైన పోరాటాలాంటిమని గుర్తు చేశారు.సమాజాన్ని రక్షించుకోవడం కోసం ఎంతైతే కృషి చేస్తామో అందులో భాగంగా మనం ఎదుర్కొనే ప్రతి సమస్య నుండి ప్రతి ఇబ్బంది నుండి ప్రతి మనోవేదన నుండి ప్రతి ఆర్థిక ఇబ్బంది నుండి భగవత్ స్వరూపం మనకు రక్షణగా అండగా నిలుస్తుందని గుర్తించాల్సి ఉంటుందన్నారు.ఎదిగే వ్యక్తులను ఎలాగైనా



తొక్కి వేయాలనే దినాల్లో మనం బ్రతుకుతున్నామని అలాగే మనం ఎదుగుతున్న పరిస్థితులు సమాజం మేలు కొరకు సమాజం బాగు కొరకు ఉపయోగించ కలిగినట్లయితే మనల్ని కదిలించడానికి వ్యక్తుల వల్ల కాదు కదా ఎంతటి శక్తుల వల్ల కూడా కాదనేది నిజమన్నారు.దుర్మార్గమైన శక్తులన్నీ ఒక్కటై సమాజాన్ని విచ్చలవిడిగా నాశనం చేస్తున్నాయని మనం కొనసాగిస్తున్న పోరాటాల్లో వాటన్నిటిని పటాపంచలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**నా జన్మదినంలోని ప్రత్యేకత..**

నేడు నా పుట్టినరోజు సందర్భంగా నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు నా కుటుంబం,నా కుటుంబ సభ్యులు గర్వంగా తలెత్తుకొని చెప్పుకోగలిగే స్థాయికి చేరడం గొప్ప అనుభూతిని కలిగిస్తుందని అదే సందర్భంలో నా ప్రతి జన్మదినాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ప్రతి సంవత్సరం నేను చేస్తున్న కార్యక్రమాలలో నేను చేస్తున్న పోరాటాలలో సమాజం కొరకు నేను నిలబడుతున్న విధానంలో ఎక్కడ తగ్గకుండా,ఎక్కడ తలొగ్గకుండా ప్రతి ఏటా ఏదో ఒక రకమైన పద్ధతిలో గర్వంగా అనుభూతిని పొందుకునే విధంగా జీవించగలుగుతుండడం నాకు వ్యక్తిగతంగా ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని భావిస్తానన్నారు.నా జన్మదినం సందర్భంగా నాకు ప్రత్యేక గుర్తింపుతో ఏమాత్రం పనిలేదని నేటి సమాజం నేటి ప్రజాస్వామ్యం నేటి భారత రాజ్యాంగం కలకాలం పాటు ప్రత్యేకంగా నిలవడం కోసం మాత్రమే నా త్యాగం నా విశ్వాసం నా పోరాటం నా గర్వం అన్నీ సమర్పించుకుంటూ సాధారణ స్థాయిలో కొనసాగడానికి ఎంతగానో ఆశిస్తానని తెలిపారు.సమాజంలో ఎందరో పొగరుబట్టిన అసాంఘిక శక్తులు నన్ను గానీ, నాకుటుంబ సభ్యులను, నా సంస్థలో పనిచేస్తున్న సిబ్బందిని గాని ఎన్నో రకాలుగా ఇబ్బందుల పాలు చేయాలని ప్రయత్నాలు చేస్తుండగా వాటన్నిటి వెనకాల రాజకీయ నాయకుల కుట్రలు పడని వ్యక్తుల కుయుక్తులు అన్నిటికి మించి జై భీమ్ సంస్థను పతనం చేయాలని కోరుకునే సంఘవిద్రోహశక్తుల ఆగడాలు ఉంటాయని భావిస్తామన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో జీవించడం ఎప్పుడైతే ప్రారంభించానో ఆ రోజు నుండి ఈరోజు వరకు ప్రతి పుట్టినరోజును బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయం కొరకు సమర్పించుకుంటామని ప్రతి దినం ఏదో ఒక రకమైన ప్రత్యేకమైన పద్ధతిలో సమాజంలో జరుగుతున్న విషయాల పట్ల ఎన్నో అంశాలను ఛాలెంజ్గా తీసుకుంటూ పోరాటాలు చేస్తుండగా ఎంచుకుంటున్న ప్రతి విషయంలో ఎంతో ప్రభావాన్ని చూపించాలని మాత్రం క్షేత్రస్థాయిలో ప్రయత్నిస్తామని ఎక్కడ తగ్గకుండా ఎవరికి భయపడకుండా సమాజంలోని ప్రజల పక్షాన నిలబడడానికి సమాజాన్ని ప్రభావితం చేయడానికి ఎంతగానో కృషి చేస్తామని వాటన్నిటిని తెలుగు ప్రజలు గుర్తిస్తూ జై భీమ్ సంస్థను ఆశీర్వదిస్తున్నందునే దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందగలుగుతున్నామని దానికి గాను తెలుగు ప్రజలకు తెలుగు ప్రభుత్వాలకు మనసారా అభినందనలు తెలుపుతున్నానన్నారు.ప్రతి దినం ఎంతో కష్టపడే నాకు ప్రతి జన్మదినం కూడా ఒక సాదారణ మైన రోజులాగానే భావిస్తూ జై భీమ్ సంస్థ నిర్మాణంలో భాగంగా ప్రతి దినం కార్యక్రమంలో నిమగ్నమైపోయి సమాజ శ్రేయస్సు వైపు దూసుకుపోవడం అలవాటుగా ఆనవాయితీగా అభివృద్ధిగా కొనసాగుతానని మనస్ఫూర్తిగా హామీ ఇస్తున్నాను అన్నారు.

# మరువలేని మధురమైన జ్ఞాపకం

**చిరకాలం గుర్తుండిపోయే చిరస్మరణీయమైన అభిమానం**
**అక్క బావ అల్లుడికి ప్రత్యేక ధన్యవాదాలు**
**ఆత్మీయతకు నిలువెత్తు నిదర్శనం**
**బాధ్యతను పెంచే ప్రతిరూపమే నా సోదరీ అభిమానం**
**డిఆర్డిఓ కౌసల్యదేవి కుటుంబసమేతంగా ఘనంగా నిర్వహి డాక్టర్ బరిగెల శివ జన్మదిన వేడుకలు**

**హన్మకొండ జై భీమ్ న్యూస్ :**

తల్లిదండ్రులు జన్మనిస్తే ఆత్మీయులు ఆదరాభిమానాలను కనపరుస్తూ ప్రేమానురాగాలను పంచుతూ జీవితంలో మర్చిపోలేని మధురమైన జ్ఞాపకాలను చిరస్మరణీయంగా గుర్తుండిపోయేలా చేయగలరని నా సోదరి డీఆర్డీఓ కౌసల్యదేవి ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు. నా జన్మదిన వేడుకలను ఎంతో ప్రేమతో, ఆప్యాయతతో తమ ఇంట్లో నిర్వహించి నన్ను ఆశీర్వదించిన మా ఆత్మీయ సోదరి డిఆర్డివో కౌసల్యదేవికి హృదయపూర్వక ధన్యవాదాలు. తన ప్రేమ, ఆప్యాయత, కుటుంబ సభ్యుల ఆదరణ నన్నెంతో ఆనందానికి గురిచేశాయి. నా పుట్టినరోజును తమ కుటుంబ వేడుకగా భావించి ఘనంగా నిర్వహించడం జీవితాంతం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం. ఈ సందర్భంగా నా అక్కకు, బావకు, అల్లుడికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీ అందరి ప్రేమాభిమానాలు, ఆశీస్సులు నాకు మరింత బాధ్యతను, సమాజ సేవలో ముందుకు సాగేందుకు మరింత ప్రేరణను అందిస్తున్నాయి. “బంధాలు రక్తంతో మాత్రమే కాదు, ప్రేమతో కూడా ఏర్పడతాయి. అలాంటి ఆత్మీయ బంధానికి ప్రతిరూపమే కౌసల్యదేవి ఆత్మీయ కుటుంబం.”



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ టీవీ ఫౌండర్, చైర్మన్
జై భీమ్ దినపత్రిక చీఫ్ ఎడిటర్.

# రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాలకు శాశ్వత భవనాలు

**ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం**
**మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్, జూన్ 11 / జై భీమ్ న్యూస్ :**

రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించనున్నట్లు వెల్లడించారు. సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి ఈ విషయాలను వెల్లడించారు. సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వివరాలను సేకరించినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సముచితం కాదని, ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. మొదటి దశలో అద్దె భవనాలు లేదా శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. అవసరమైన స్థలాలను వెంటనే గుర్తించి నిర్మాణ పనులను వేగంగా ప్రారంభించేలా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలను ఒకే నమూనాలో, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి తో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇవ్వనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన జరగడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను మంజూరు చేసి పరిపాలనను బలోపేతం చేసినట్లు పేర్కొన్నారు. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి భవనాలు నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. గచ్చిబౌలి, మేడ్చల్-మల్కాజిగిరి, పఠాన్ చెరువు, కోహెడ ప్రాంతాల్లో ఇప్పటికే శంకుస్థాపనలు జరిగి పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. అలాగే రెండు డీఐజీ కార్యాలయాలు, నాలుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 4 వేల నుంచి 10 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒకే నమూనాలో నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాల గుర్తింపు కార్యక్రమం కూడా ముమ్మరంగా కొనసాగుతోందని, త్వరలో క్యూర్ పరిధిలోని జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.



# దళిత స్మశానవాటిక స్థలాన్ని కాపాడాలి: ప్రజాసంఘాల డిమాండ్

**హన్మకొండ, 11 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ 56వ డివిజన్ గోపాలపురంలో ఉన్న దళిత స్మశానవాటిక స్థలాన్ని పరిరక్షించాలని సీఐటీయూ, కేవీపీఎస్, ఐద్వా తదితర ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం ప్రజాసంఘాల నాయకులు గోపాలపురం చెరువు పరిసర ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి. ఉప్పలయ్య, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్. దీప మాట్లాడుతూ, సర్వే నంబర్ 89లోని భూమిలో గత 60 ఏళ్లుగా దళితులు స్మశానవాటికగా ఉపయోగిస్తున్నారని తెలిపారు. దళితుల అంత్యక్రియలు నిర్వహించే ఈ ప్రాంతంలో సుమారు వెయ్యికి పైగా సమాధులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వానికి చెందిన సుమారు 22 ఎకరాల భూమి అక్రమ రిజిస్ట్రేషన్లు, ఆక్రమణలకు గురైందని ఆరోపించారు. ప్రస్తుతం మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పేరిట అభివృద్ధి పనులు చేపడుతూ, సమాధులను యంత్రాల సహాయంతో తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. స్థానిక దళితులు అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ స్పందన లేకపోవడంతో పాటు, అక్కడ సమాధులు లేవని చెబుతూ పోలీసులను మోహరించి ప్రజలను బెదిరిస్తున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ, దళితుల హక్కుల పరిరక్షణలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.32 ప్రకారం దళితులకు రెండు ఎకరాల స్మశానవాటిక స్థలాన్ని కేటాయించాలని, అలాగే గత నాలుగేళ్లుగా అక్కడ నివసిస్తున్న గుడిసెవాసులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మాండవ రాజ్ రమాదేవి, తార, సుధాకర్, సీఐటీయూ నాయకులు వల్లపు రాజు, కుక్కమూడి రవీందర్ తదితర ప్రజాసంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల ద్రోహి సీఎం రేవంత్ రెడ్డి

**ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**







**కేయూ క్యాంపస్ / జై భీమ్ న్యూస్ :**

పోలీస్ శాఖలో 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయం నుంచి సెకండ్ గేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కెయూ సెకండ్ గేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో కేవలం 5 వేల పోస్టులకు కాకుండా 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కానిస్టేబుల్ అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితిని 36 సంవత్సరాలకు, ఎస్సై అభ్యర్థులకు 38 సంవత్సరాలకు పెంచాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, సీఎం నిరుద్యోగులను మోసం చేస్తున్నారని మంద నరేష్ విమర్శించారు. నిరుద్యోగ యువతకు అన్యాయం జరిగితే ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్, కెయూ అధ్యక్షులు అడ్డ రాజేష్, ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాస్, రందీర్, ప్రణయ్, పవన్, కార్తీక్, వేణు, సాయి కిరణ్, వెంకటేష్, సూర్యతో పాటు పలువురు పోలీస్ ఉద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీస్ అకాడమీలో మూడు కీలక కార్యక్రమాలు ప్రారంభం

**ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట**

**హైద్రాబాద్, 11 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ)లో గురువారం ఉద్యోగులు, శిక్షణార్థులు మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అకాడమీ డైరెక్టర్ శ్రీమతి అభిలాష్ బిష్ట్ ఐపీఎస్ ఆధ్వర్యంలో నూతన ఆర్టీసీ బస్ స్టాప్ ప్రారంభం, ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో నూతన స్టేజ్ ప్రారంభం, చిల్డ్రన్ సమ్మర్ క్యాంప్-2026 ముగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అకాడమీ ప్రధాన ద్వారం వద్ద నూతనంగా నిర్మించిన ఆర్టీసీ బస్ స్టాప్‌ను డైరెక్టర్ ప్రారంభించారు. ఉద్యోగులు, శిక్షణార్థులు, కుటుంబ సభ్యులు మరియు అకాడమీని సందర్శించే అతిథులకు సౌకర్యవంతమైన ప్రజా రవాణా అందించేందుకు ముషీరాబాద్ డిపో సహకారంతో ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో మూడు నుంచి నాలుగు బస్సు ట్రిప్పులు నడిచేలా చర్యలు తీసుకున్నారు. ఎండ, వర్షం నుంచి రక్షణ కల్పించేలా ఆధునిక నమూనాలో బస్ స్టాప్‌ను నిర్మించారు. అనంతరం అకాడమీ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో నూతనంగా నిర్మించిన స్టేజ్‌ను ప్రారంభించారు. ఈ వేదిక ద్వారా పరేడ్‌లు, క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, శిక్షణా కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని డైరెక్టర్ తెలిపారు. అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన చిల్డ్రన్ సమ్మర్ క్యాంప్-2026 ముగింపు కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఏప్రిల్ 28 నుంచి జూన్ 6 వరకు 33 రోజుల పాటు సాగిన ఈ శిబిరంలో 142 మంది చిన్నారులు పాల్గొన్నారు. యోగా, చెస్, కంప్యూటర్, ఆర్ట్స్, డాన్స్, ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్, డ్రాయింగ్ తదితర అంశాల్లో శిక్షణ పొందిన విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అకాడమీలో కొనసాగుతున్న సంక్షేమ కార్యక్రమాలను డైరెక్టర్ వివరించారు. మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చిన్నారి క్రెచ్ ద్వారా 2 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల 15 మంది చిన్నారులకు సంరక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఉద్యోగులు, శిక్షణార్థులు, వారి కుటుంబ సభ్యుల విజ్ఞాన వికాసం కోసం “తరంగజ్యోతి” కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఉద్యోగుల అవసరాల కోసం ఆధునిక క్యాంటీన్, స్టోర్‌ను ఏర్పాటు చేసి నాణ్యమైన ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువులను సరసమైన ధరలకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. దేశంలోనే అత్యుత్తమ పోలీస్ శిక్షణా సంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందిన తెలంగాణ పోలీస్ అకాడమీ, శిక్షణతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తోందని డైరెక్టర్ అభిలాష్ బిష్ట్ తెలిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, కుటుంబ అనుకూల కార్యక్రమాలు, పిల్లల సంరక్షణ, ఉద్యోగుల సౌకర్యాల కల్పన ద్వారా అకాడమీ ఆదర్శవంతమైన సంక్షేమ నమూనాగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్టీసీ ముషీరాబాద్ డిపో మేనేజర్ రఘు, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు డి. మురళీధర్, వెంకటేశ్వర్లు, శ్రీరామమూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్లు నాగేశ్వరరావు, వేముల శ్రీనివాసరావు, రాంబాబు, డీఎస్పీలు సతీష్, ఆదూరి శ్రీనివాసరావు, తిరుపతి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు, అకాడమీ సిబ్బంది పాల్గొన్నారు.





# విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు: పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్






**వరంగల్, 11 జూన్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

పోలీసు అధికారులు తమ విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరించారు. నేరాల నియంత్రణ, పెండింగ్ కేసుల పరిష్కారం, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించడమే లక్ష్యంగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. గురువారం కిట్స్ కళాశాల సమావేశ మందిరంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ పాల్గొని కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా తొలిసారిగా సీసీటీఎన్ఎస్ (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్) అప్లికేషన్ 2.0 ద్వారా పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలు, వివిధ విభాగాల పనితీరును ఆన్‌లైన్ విధానంలో పరిశీలించారు. సంబంధిత స్టేషన్ హౌస్ అధికారులతో నేరుగా మాట్లాడి కేసుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. ఎక్కువ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి కేసులో దర్యాప్తు నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కేసుల పరిష్కారంలో జాప్యం జరగకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. నేర నియంత్రణలో భాగంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని కమిషనర్ సూచించారు. స్టేషన్ అధికారులు వ్యక్తిగతంగా వారి నివాస ప్రాంతాలకు వెళ్లి తనిఖీలు నిర్వహించాలని, వారి కదలికలపై పూర్తి సమాచారం కలిగి ఉండాలని ఆదేశించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాబోయే విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పాఠశాలలకు విద్యార్థులను తరలించే స్కూల్ బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల అర్హతలు, భద్రతా ప్రమాణాలను స్థానిక పోలీసులు స్వయంగా పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థుల ప్రాణ భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని పేర్కొన్నారు. విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాలు, పొగాకు ఉత్పత్తుల విక్రయాలను పూర్తిగా అరికట్టాలని కమిషనర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని సూచించారు. ఇటీవల హైదరాబాద్‌లో చోటుచేసుకున్న కొన్ని ఘటనలను దృష్టిలో ఉంచుకొని నగరంలో నివసిస్తున్న నేపాల్ దేశ పౌరుల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. వారు ఎక్కడ పనిచేస్తున్నారు, ఎక్కడ నివసిస్తున్నారు, ముఖ్యంగా గృహాల్లో పనిచేస్తున్న వారి వివరాలను నమోదు చేసి అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించేందుకు నిర్వహించే లోక్ అదాలత్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు. రాజీ ద్వారా పరిష్కారం అయ్యే కేసులను పెద్ద సంఖ్యలో లోక్ అదాలత్‌కు పంపించి పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అలాగే పెండింగ్‌లో ఉన్న డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. నేరాల నియంత్రణతో పాటు ప్రజలలో పోలీసు శాఖపై విశ్వాసం పెంపొందించేలా అధికారులు పని చేయాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా స్వీకరించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజా భద్రత, నేరాల నియంత్రణ, కేసుల వేగవంతమైన దర్యాప్తు అంశాల్లో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, అదనపు డీసీపీలు రవి, బాలస్వామి, ప్రభాకర్ రావు, సురేష్‌కుమార్‌తో పాటు ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో కమిషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్ల పనితీరును సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.




## పోలీస్ శాఖలో 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయాలి: ఏబీఎస్ఎఫ్





**హన్మకొండ, 11 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

పోలీస్ శాఖలో 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసి నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మంద నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయం నుంచి సెకండ్ గేట్ వరకు ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేయూ సెకండ్ గేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మంద నరేష్ మాట్లాడుతూ, పోలీస్ శాఖలో కేవలం 5 వేల పోస్టులు కాకుండా 20 వేల పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. అలాగే కానిస్టేబుల్ పోస్టులకు గరిష్ఠ వయోపరిమితిని 36 సంవత్సరాలకు, ఎస్సై పోస్టులకు 38 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఆ హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధార సురేష్, కేయూ అధ్యక్షుడు అడ్డ రాజేష్, ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్, రందీర్, ప్రణయ్, పవన్, కార్తీక్, వేణు, సాయికిరణ్, వెంకటేష్, సూర్యతో పాటు పలువురు పోలీస్ ఉద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.

## బాధ్యతను మించిన మానవత్వం

**ఆపదలో అండగా నిలిచిన పర్వతగిరి సీఐ రాజగోపాల్‌కు ప్రశంసల వెల్లువ**





**వరంగల్, 11 జూన్ 2026 (జై భీమ్ న్యూస్)**

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో రోడ్డు ప్రమాదాలు జరిగినా పట్టించుకోకుండా వెళ్లిపోయే ఘటనలు తరచూ కనిపిస్తున్నాయి. అలాంటి పరిస్థితుల్లో పర్వతగిరి సీఐ రాజగోపాల్ చూపిన మానవత్వం అందరి ప్రశంసలు అందుకుంటోంది. విధి నిర్వహణకు వెళ్తున్న సమయంలో ప్రమాదంలో గాయపడిన దంపతులకు సకాలంలో సహాయం చేసి వారి ప్రాణాలను కాపాడేందుకు చేసిన కృషి స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. హంటర్ రోడ్డులోని జేఎస్ఎం కళాశాల సమీపంలో కారు, స్కూటీ ఢీకొన్న ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్న దంపతులు తీవ్రంగా గాయపడి రక్తపు మడుగులో పడిపోయారు. ప్రమాదం జరిగిన వెంటనే అక్కడి నుంచి వెళ్తున్న పర్వతగిరి సీఐ రాజగోపాల్ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు. చాలామంది చూస్తూ వెళ్లిపోయే పరిస్థితుల్లో ఆయన మాత్రం తన విధుల కంటే ముందుగా మానవత్వాన్ని ప్రదర్శించారు. గాయపడిన వారికి తక్షణ సహాయం అందించేందుకు స్వయంగా చర్యలు చేపట్టారు. వెంటనే ఒక ఆటోను ఏర్పాటు చేసి, గాయపడిన వ్యక్తిని అందులో ఎక్కించి ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు. అంతటితో ఆగకుండా స్వయంగా ఆటోలోనే వారితో పాటు వెళ్లి హంటర్ రోడ్డులోని మెడికవర్ ఆసుపత్రికి చేర్చారు. అక్కడ వైద్యులతో మాట్లాడి బాధితులకు అత్యవసర చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. ప్రమాదంతో భయాందోళనకు గురైన దంపతులకు ధైర్యం చెబుతూ భరోసా కల్పించారు. సమాజంలో మానవీయ విలువలు తగ్గిపోతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో సీఐ రాజగోపాల్ చేసిన ఈ మానవతా సేవ పలువురికి స్ఫూర్తిగా నిలిచింది. పోలీసు అధికారి కేవలం చట్ట పరిరక్షకుడిగానే కాకుండా ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే రక్షకుడిగా కూడా వ్యవహరించగలడని ఆయన మరోసారి నిరూపించారు. సమయానికి స్పందించి గాయపడిన దంపతులకు ప్రాణాపాయ పరిస్థితి నుంచి ఉపశమనం కల్పించిన సీఐ రాజగోపాల్ సేవా తత్వాన్ని స్థానికులు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకులు అభినందిస్తున్నారు. మానవత్వం, బాధ్యత, సేవా భావానికి నిదర్శనంగా నిలిచిన ఆయన చర్యలు పోలీసు శాఖకు మంచి పేరు తీసుకొచ్చాయని పలువురు పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు చూపిన చొరవకు సీఐ రాజగోపాల్‌పై ప్రశంసల వెల్లువ కొనసాగుతోంది. ఆయన చేసిన సేవ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# సమన్వయంతో కడిపికొండ-బొడ్రాయి రహదారి విస్తరణ పనులు పూర్తి చేయాలి

### క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



**హన్మకొండ, 11 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా చేపడుతున్న రహదారి విస్తరణ, అభివృద్ధి పనులను సమన్వయంతో, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కడిపికొండ నుంచి బొడ్రాయి వరకు ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న రహదారి విస్తరణ, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుమారు 1.6 కిలోమీటర్ల మేర కొనసాగుతున్న ఈ రహదారి విస్తరణ పనుల పురోగతిని పరిశీలించిన ప్రజాప్రతినిధులు, అధికారులు సంబంధిత ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. రహదారి విస్తరణతో పాటు డ్రైనేజీ నిర్మాణం, యుటిలిటీల మార్పిడి, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రహదారి విస్తరణ పనులు అత్యంత ప్రాధాన్యతతో చేపడుతున్నట్లు తెలిపారు. పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రజలకు దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధంగా పనులు నిర్వహించాలని ఆదేశించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రహదారిపై నీరు నిల్వ కాకుండా శాస్త్రీయ పద్ధతిలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని జీడబ్ల్యూఎంసీ అధికారులకు సూచించారు. రహదారి ఇరువైపులా సమర్థవంతమైన మురుగునీటి కాలువల నిర్మాణం చేపట్టి భవిష్యత్తులో నీటి నిల్వ సమస్యలు తలెత్తకుండా చూడాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, అభివృద్ధి పనుల అమలులో సంబంధిత శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని తెలిపారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, రహదారి విస్తరణ వంటి పనులను ఒకే ప్రణాళికతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. పనుల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనులు జరుగుతున్న సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటుపై దృష్టి సారించాలని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్థానిక ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ, హనుమకొండ నగర పరిసర ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కడిపికొండ--బొడ్రాయి రహదారి విస్తరణ పూర్తయితే ప్రజలకు రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్, జీడబ్ల్యూఎంసీ సిటీ ప్లానర్ రవీంద్ర వాడేకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, సంబంధిత శాఖల అధికారులు, ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ సీట్లకు డ్రా

### పారదర్శకంగా అర్హుల ఎంపిక: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, 11 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

పేద మరియు అర్హులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ (బీఏఎస్) పథకం కింద 2026--27 విద్యా సంవత్సరానికి విద్యార్థుల ఎంపిక కోసం డ్రా కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో గురువారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల ఎంపికను పూర్తిగా పారదర్శకంగా చేపట్టారు. జిల్లాలోని 8 బెస్ట్ అవైలబుల్ స్కూల్స్‌లో మొత్తం 122 సీట్లు అందుబాటులో ఉండగా, అందులో 60 నాన్-రెసిడెన్షియల్, 62 రెసిడెన్షియల్ సీట్లు ఉన్నాయి. మొదటి తరగతిలో ప్రవేశాల కోసం 60 సీట్లకు గాను 103 దరఖాస్తులు అందడంతో డ్రా పద్ధతి ద్వారా అర్హులను ఎంపిక చేశారు. కాగా, ఐదో తరగతిలో 62 సీట్లకు కేవలం 44 దరఖాస్తులు మాత్రమే రావడంతో దరఖాస్తు చేసిన విద్యార్థులందరినీ ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకం ద్వారా విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో మెరుగైన విద్యను పూర్తిగా ఉచితంగా అందించే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఎంపిక ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేదా వివక్షకు తావు లేకుండా పూర్తిస్థాయి పారదర్శకత పాటించామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అర్హ విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యాభ్యాసం ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ పథకం కింద ఎంపికైన విద్యార్థులకు మొదటి తరగతి నుంచి పదో తరగతి వరకు ఉచిత విద్య అందించబడుతుందని అధికారులు తెలిపారు. అలాగే ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కూడా కల్పించనున్నట్లు వెల్లడించారు. దీంతో గ్రామీణ, పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు మరింత అవకాశాలు లభించనున్నాయి. డ్రా ప్రక్రియ అనంతరం ఎంపికైన విద్యార్థుల జాబితాలను సంబంధిత పాఠశాలల నోటీసు బోర్డులతో పాటు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ప్రదర్శించనున్నట్లు అధికారులు తెలిపారు. తల్లిదండ్రులు సంబంధిత పాఠశాలలు, జిల్లా విద్యాధికారి కార్యాలయంలో వివరాలను తెలుసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారులు (ఎంఈఓలు), కమిటీ సభ్యులు, ఎస్సీ సంఘాల ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించబడిందని పాల్గొన్న తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.





# ఆరోగ్యశాఖలో ముగిసిన బదిలీల ప్రక్రియ

### 157 కేడర్లలో 4,869 మంది ఉద్యోగుల బదిలీ

**హైదరాబాద్, జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

రాష్ట్ర ఆరోగ్యశాఖలో భారీ స్థాయిలో చేపట్టిన బదిలీల ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది. వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ప్రభుత్వ వైద్య సంస్థల్లో మానవ వనరుల సమతుల్యతను కాపాడుతూ ప్రభుత్వం 157 కేడర్లలో మొత్తం 4,869 మంది ఉద్యోగులను బదిలీ చేసింది. బదిలీల్లో అత్యధికంగా పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్ పరిధిలో 2,258 మంది ఉద్యోగులు బదిలీ అయ్యారు. అలాగే వైద్య ఆరోగ్యశాఖలోని వివిధ విభాగాలు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, టీచింగ్ హాస్పిటళ్లలో అవసరాలకు అనుగుణంగా డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని పునర్వ్యవస్థీక రించారు. త్వరలో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, అనుబంధ టీచింగ్ హాస్పిటళ్లలో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎనఎంసీ) తనిఖీలు ప్రారంభంకానున్న నేపథ్యంలో ప్రభుత్వం బదిలీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. ఎనఎంసీ నిర్దేశిరచిన ప్రమాణాలకు అనుగుణంగా ప్రతి మెడికల్ కాలేజీలో అవసరమైన సంఖ్యలో అధ్యాపకులు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా బదిలీలను నిర్వహించింది. అదే సమయంలో ఒకే హాస్పిటల్ నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులను ఒకేసారి బదిలీ చేస్తే రోగులకు అందే సేవలపై ప్రభావం పడే అవకాశం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో వైద్య సేవలకు ఆటంకం కలగకుండా బదిలీల పక్రియను ప్రణాళికాబద్ధంగా అమలు చేసింది. ప్రక్రియలో భాగంగా ఒకే స్టేషన్‌లో నాలుగు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేసిన ఉద్యోగులకు మాత్రమే బదిలీకి అవకాశం కల్పించింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ సర్వీస్ ఉన్న ఉద్యోగులకు బదిలీల అవకాశం కల్పిస్తే జిల్లాల్లోని ఆసుపత్రుల్లో డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ విషయంలో గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల స్థాయిలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ?యనిటీ హెల్త్ సెంటర్లను, జిల్లా కేంద్రాల్లోని టీచింగ్ హాస్పిటళ్లను బలోపేతం చేస్తోంది. ప్రజలకు అవసరమైన వైద్య సేవల్లో దాదాపు 90 శాతం సేవలను జిల్లా స్థాయిలోనే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు, మానవ వనరులను పెంచుతోంది. ఇదే వ్యూహంలో భాగంగా ఇటీవల నియామకాలు పొందుతున్న డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బందికి కూడా గ్రావిణ మరియు జిల్లా స్థాయి వైద్య సంస్థల్లోనే పోస్టింగ్‌లు ఇస్తోంది. దీనివల్ల గ్రావిణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది కొరత తగ్గడంతో పాటు ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించే ప్రయత్నం చేస్తోంది. హైదరాబాద్, వరంగల్ వంటి పట్టణాల్లోని ప్రభుత్వ హాస్పిటళ్లకు వచ్చి ట్రీట్‌మెంట్ తీసుకునే పేషెంట్లకు రవాణా, ఇతర ఖర్చుల భారం ఉంటోంది. ఈ నేపథ్యంలో జిల్లాల్లోనే అవసరమైన చికిత్స అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. బదిలీల పక్రియను పారదర్శకంగా, వైద్య సేవల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించడం ద్వారా రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందని ఆరోగ్యశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. దిలీల్లో దీర్ఘకాలం హైదరాబాద్ వంటి ఒకే స్టేషన్‌లో పనిచేసిన వారిని బదిలీ చేయడంతో.. జిల్లాల్లో సుదీర్ఘకాలం పని చేసిన డాక్టర్లు, సిబ్బందికి హైదరాబాద్‌కు వచ్చే అవకాశం దక్కింది. ఈ నేపథ్యంలో వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో పేషెంట్లకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని డాక్టర్లు చెబుతున్నారు.

### ఈ రాత్రికే భీకర దాడులు తప్పవు

వాషజంగ్టన్,జూన్ 11 (జై భీమ్ న్యూస్) : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఈరోజు రాత్రి ఇరాన్‌పై చాలా తీవ్రంగా దాడి చేస్తాం' అని తన సోషల్ మీడియా 'ట్రూత్' ద్వారా వెల్లడించారు. ట్రంప్ ప్రకటన పశ్చిమాసియా దేశాలలో ఉద్రిక్తతలను మరింత పెంచింది. కేవలం సైనిక చర్యలకే పరిమితం కాకుండా, ఇరాన్‌కు అత్యంత కీలకమైన చమురు, సహజవాయు మౌలిక వసతులపై కూడా నియంత్రణ సాధించే దిశగా అడుగులు వేయనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌కు ప్రధాన చమురు ఎగుమతి కేంద్రంగా ఉన్న ఖర్గ్ ద్వీపం సహా పలు చమురు మౌలిక వసతులను నియంత్రణలోకి తీసుకుంటామని పేర్కొన్నారు.

# ఎపిలో నేటినుంచి బడిగంటలు

### రెండు నెలల విరామం తరవాత తెరుచుకుంటున్న స్కూళ్లు

**అమరావతి, జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్‌లో బడిగంటకు వేళాయింది. దాదాపు రెండు నెలల విరామం తర్వాత స్కూళ్లు తెరుచుకోబోతున్నాయి. శుక్రవారం నుంచి స్కూళ్లు పున:ప్రారంభం అవుతున్నాయని విద్యాశాఖ తెలిపింది. ఈ మేరకు ఏడాది క్యాలెండర్‌ను విడుదల చేసింది. 229 పని దినాలు, 87 రోజులు సెలవు దినాలుగా ప్రకటించింది. పరీక్షల షెడ్యూల్‌ను సైతం విద్యాశాఖ విడుదల చేసింది. రెండు నెలల పాటు చిన్నారులు ఆటాపాటలతో ఎంజాయ్ చేశారు. కుటుంబ సభ్యులతో సరదాగా గడిపారు. ఇప్పుడు మళ్లీ బ్యాగ్‌లు భుజాన వేసుకుని.. పుస్తకాలతో కుస్తీ పట్టే సమయం దగ్గర పడింది. నేటితో వేసవి సెలవులు ముగియడంతో లక్షలాది మంది విద్యార్థులు మళ్లీ బడి బాట పట్టనున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. విద్యాశాఖ రూపొందించిన షెడ్యూల్ ప్రకారం.. ఈ విద్యా సంవత్సరంలో మొత్తం 229 పని దినాలు ఉండగా, 87 రోజులు సెలవులు కేటాయించారు. విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు పాఠ్యాంశాల పూర్తి, పరీక్షల నిర్వహణకు అనుగుణంగా ఈ క్యాలెండర్‌ను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో దసరా, సంక్రాంతి, క్రిస్మస్ తదితర ప్రధాన పండుగల సందర్భంగా సెలవులను ప్రకటించారు. అలాగే ప్రభుత్వ సెలవులు, ఆదివారాలు కలిపి మొత్తం 87 రోజుల విరామం లభించనుంది. అంతేకాకుండా విద్యాశాఖ వార్షిక పరీక్షలు, త్రైమాసిక, అర్ధవార్షిక పరీక్షల షెడ్యూల్‌ను కూడా విడుదల చేసింది. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, సమయపాలన పాటించడం లక్ష్యంగా పరీక్షల తేదీలను ముందుగానే ప్రకటించినట్లు పేర్కొంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ ప్రణాళికలను ముందుగానే సిద్ధం చేసుకునే అవకాశం లభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పాఠ్యపుస్తకాల పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు ఉత్సాహంగా పాఠశాలలకు హాజరై విద్యలో మరింత రాణించాలని విద్యాశాఖ ఆకాంక్షించింది.

# హామీలు నెరవేర్చలేక కేంద్రంపై నిందలా

### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ డికె అరుణ

**మహబూబ్‌నగర్,జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

రాష్ట్ర ప్రభుత్వం పనులు చేయలేక కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని కాంగ్రెస్ పార్టీ నేతలను బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. గురువారం మక్తల్‌లో ఎంపీ డీకే అరుణ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. నూతన గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రహదార్లు, అంగన్వాడీ కేంద్రాలు, భవనాలు, బాలింతలకు, గర్భిణీలకు కేంద్ర ప్రభుత్వమే పౌష్టిక ఆహారం అందిస్తుందన్నారు. ఈ రెండున్నర ఏళ్లలో ఏ ఒక్క పెండింగ్ పనులు చేయలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రాంతాల మధ్య విద్వేషాలు, సెంటిమెంట్‌తో మాయమాటలు చెప్పి అధికారంలో వచ్చాడన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మరొక్కసారి గారడి మాటలతో అబద్ధం చెప్పి అధికారంలో వచ్చాడని మండిపడ్డారు. రెండు తులాల బంగారం, మహిళలకు రూ.2 వేల పెన్షన్ ఎందుకు ఇవ్వడం లేదంటూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంపీ సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత చేసిన అభివృద్ధి ఏమిటని ఆ పార్టీ నేతలను ఈ సందర్భంగా నిలదీశారు. రేవంత్ రెడ్డి సర్కార్ చేసిన అప్పు ఎంతో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కొడంగల్‌లో రోడ్లు వేస్తే సరిపోదని.. రాష్ట్రమంతా వేయాలన్నారు. కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారని ఆరోపించారు. ఇంటి జాగా లేని వారికి స్థలం ఇచ్చి ఇల్లు ఇస్తామన్న హామీ ఏమైందంటూ కాంగ్రెస్ పార్టీ నేతలను బీజేపీ ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. దేశంలో అధిక కాలం ప్రధాన మంత్రి పదవి చేపట్టి ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డు సృష్టించారన్నారు. దేశాన్ని అన్ని రకాలుగా బీజేపీ అభివృద్ధి చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. అందుకే దేశ ప్రజలు మూడోసారి బీజేపీకి అధికారాన్ని కట్టబెట్టారని డీకే అరుణ చెప్పారు.

# వరంగల్ జిల్లాలో 48 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విభాగాలు

### చెన్నారావుపేట నుంచి వర్ధన్నపేట వరకు ఎంపిక... 48 మంది బోధకుల నియామకానికి నోటిఫికేషన్




**వరంగల్, జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

చిన్నారులకు ప్రాథమిక దశ నుంచే నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో వరంగల్ జిల్లాలోని 48 ప్రభుత్వ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రీ-ప్రైమరీ విభాగాలను ప్రారంభించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి (ఎఫ్ఏసీ) తెలిపారు. ఈ మేరకు ఎంపిక చేసిన పాఠశాలల జాబితాను విడుదల చేశారు. జిల్లాలోని చెన్నారావుపేట, దుగ్గొండి, గీసుగొండ, ఖానాపూర్, ఖిలా వరంగల్, నల్లబెల్లి, నర్సంపేట, నెక్కొండ, పర్వతగిరి, రాయపర్తి, సంగెం, వరంగల్, వర్ధన్నపేట మండలాలకు చెందిన మొత్తం 48 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ విభాగాలు ఏర్పాటు కానున్నాయి. చెన్నారావుపేట మండలంలోని చెన్నారావుపేట, యెల్లాయిగూడెం, కొనాపురం, ఎస్సీ కాలనీ పాఠశాలలు, దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి, దేశాయిపల్లి, చాపలబండ, మండపల్లి పాఠశాలలు ఎంపికయ్యాయి. అలాగే గీసుగొండ, ధర్మారం, గొర్రెకుంట, మానుగొండ, ఖానాపూర్, అశోక్‌నగర్, మంగళవారిపేట, మనుబోతులగడ్డ పాఠశాలలు జాబితాలో ఉన్నాయి. ఖిలా వరంగల్ మండలంలోని బొంబాయి రైస్ మిల్, రంగసాయిపేట, ఊరుసు, శ్రీ తోట పాఠశాలలు, నల్లబెల్లి మండలంలోని నల్లబెల్లి, ముద్దుచెక్కలపల్లి, బొల్లోనిపల్లి, నందిగామ పాఠశాలలు కూడా ఎంపికయ్యాయి. నర్సంపేట, నెక్కొండ, పర్వతగిరి, రాయపర్తి, సంగెం, వరంగల్, వర్ధన్నపేట మండలాలకు చెందిన పలు పాఠశాలల్లో కూడా ప్రీ-ప్రైమరీ విభాగాలు ప్రారంభం కానున్నాయి. ఈ విభాగాల నిర్వహణ కోసం 48 మంది బోధకులను గౌరవ వేతన ప్రాతిపదికన నియమించనున్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వారికి నెలకు రూ.8 వేల గౌరవ వేతనం, పట్టణ ప్రాంతాల్లో పనిచేసే వారికి రూ.6 వేల గౌరవ వేతనం అందజేయనున్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 19వ తేదీ వరకు సంబంధిత మండల విద్యాధికారుల కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలని జిల్లా విద్యాశాఖ సూచించింది. జిల్లా విద్యాశాఖ అధికారి జారీ చేసిన ఉత్తర్వులతో జిల్లాలో ప్రీ-ప్రైమరీ విద్యాభివృద్ధికి కొత్త ఊతం లభించనుంది.

# ఏటా 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమయ్యింది

### సిఎం రేవంత్‌కు బిఆర్ఎస్ నేతల సూటి ప్రశ్న

**హైదరాబాద్,జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో అన్ని అబద్దాలతో కాలం గడిపారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ విమర్శించారు. గడిచిన రెండేళ్లలో ఉద్యోగ నియమకాలపై ముఖ్యమంత్రికి సవాలు విసిరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డి సుధీర్ రెడ్డి, మాదవరం కృష్ణారావు, కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ రాజుతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో ప్రతి ఏటా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులందరూ నిరుద్యోగులకు హామీ ఇచ్చారని, నేటికి కేవలం 12 వేల 600 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే ఇచ్చిన నోటిఫికేషన్లను మాత్రమే భర్తీ చేశారని ఆరోపించారు. 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు రుజువు చేస్తే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేస్తామని, దమ్ముంటే మీరు రాజీనామా చేయాలని ముఖ్యమంత్రికి డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీలతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ నగరానికి దూరంగా ఫార్మాసిటీ కోసం స్థలాన్ని ఎంపిక చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఆనవాళ్లు కనిపించకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫార్మాసిటీ స్థలంలో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి పూనుకున్నారని వెల్లడించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సెక్రటేరియట్, కమాండ్ కంట్రోల్ రూం , కేబుల్ బ్రిడ్జితో పాటు అనేక నిర్మాణ పనులను కేసీఆర్ చేపట్టారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క కొత్త నిర్మాణ పనులు చేపట్టలేదని ఆరోపించారు. మూసీ ప్రక్షాళన చేపట్టిందని కేసీఆర్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రజలు నివశిస్తున్న ప్రాంతంలో తాగునీరు, రోడ్లు, విద్యుత్ సౌకర్యాలు, శానిటేషన్ తదితర అభివృద్ధి చేపట్టాలని, జనాలు లేని చోట పనులు చేయడం సరైనది కాదని సూచించారు.

# ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రత

### ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ
### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్,జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

ఖమ్మం రైతాంగానికి శాశ్వత సాగునీటి భద్రతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. గురువారం జలసౌధలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.సీతమ్మసాగర్ సహా అన్ని ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేస్తామని వెల్లడించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. భూసేకరణ, అటవీ అనుమతులు, నిధుల సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని చెప్పారు. సీతారామ ప్రాజెక్టు ఖమ్మం భవిష్యత్తును మార్చే ప్రాజెక్టు అని మంత్రి తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ ద్వారా కొత్త ఆయకట్టుకు సాగునీరు, పాత ఆయకట్టుకు స్థిరీకరణ చేస్తామన్నారు. మున్నేరు - పాలేరు అనుసంధానం.. ఖమ్మం, సూర్యాపేట రైతులకు వరమన్నారు. విద్యుత్ ఖర్చు లేకుండా గ్రావిటీతో నీటిని మళ్లించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భద్రాచలం, ఖమ్మం వరద రక్షణ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని.. ప్రతి ప్రాజెక్టుకు గడువులు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# హర్యానాలో బిష్ణోయ్ గ్యాంగ్ దాడి

**జిమ్ యాజమానిపై కాల్పులు..**

**అక్కడిక్కడే మృతి చెందిన ట్రైనర్ కపిల్**

**న్యూఢిల్లీ,జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

హర్యానాలోని హన్సి ప్రాంతంలో గురువారం తెల్లవారుజామున ఒక ఘోరమైన హత్యాకాండ చోటుచేసుకుంది. ఫవ్వారా చౌక్ సమీపంలో తెల్లవారుజామున సుమారు 5:30 గంటల సమయంలో, కపిల్ అనే రెడ్ జిమ్ యజమాని యువతీ యువకులకు వ్యాయామ శిక్షణ ఇస్తుండగా ఈ దాడి జరిగింది. హెల్మెట్లు ధరించి మోటార్ సైకిల్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని దుండగులు, కపిల్‌ను లక్ష్యంగా చేసుకుని అతి సమీపం నుండి దాదాపు 10 రౌండ్ల కాల్పులు జరిపారు. దుండగులు అతని తల, వీపు భాగాలను గురిచేసి కాల్చడంతో కపిల్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఆకస్మిక కాల్పుల సమయంలో అక్కడ వ్యాయామం చేస్తున్న శిఖ అనే మహిళకు కూడా బుల్లెట్ గుర్తులు తగలడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం హిసార్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ, ఫోరెన్సిక్ బృందాలు రంగంలోకి దిగి సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ దర్యాప్తును ముమ్మరం చేశాయి. హత్య జరిగిన కొద్దిసేపటికే, గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠాకు చెందిన హరి బాక్సర్ అనే సభ్యుడు ఒక ఆడియో సందేశాన్ని విడుదల చేస్తూ ఈ హత్యకు తామే బాధ్యులమని ప్రకటించాడు. తనతో పాటు ఆర్‌డి ధలివాల్, హర్మాన్ సంధు, విక్రమ్ కాధల్ కలిసి ఈ దాడికి వ్యూహం రచించినట్లు పేర్కొన్నాడు. గతంలో షేక్‌పురా ధరిక్‌పురియాలో జరిగిన కాల్పుల ఘటనలో కపిల్ తమ ప్రత్యర్థులకు కుట్రపూరితంగా సహకరించాడని, అందుకే అతడిని అంతమొందించామని ఆడియోలో తెలిపాడు. ఈ విషయమై గతంలో తమ అనుచరుడు సుందర్ హన్సి ద్వారా కపిల్‌ను రెండుసార్లు హెచ్చరించినప్పటికీ అతను వినలేదని పేర్కొన్నాడు. అంతేకాకుండా.. ఇటీవల ఢిల్లీలో జరిగిన కాల్పుల ఘటనకు కూడా తమ గ్యాంగే కారణమని, బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు సన్నిహితంగా ఉంటున్న సదరు వ్యక్తికి ఎంత భద్రత ఉన్నా వదిలిపెట్టబోమని ఆ ఆడియోలో తీవ్ర హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం. ప్రస్తుతం విదేశాల్లో తలదాచుకుంటూ ఈ తరహా దాడులకు పాల్పడుతున్న బిష్ణోయ్ గ్యాంగ్ కదలికలు పోలీసు వ్యవస్థకు పెద్ద సవాల్‌గా మారాయి.

# అప్పలతో కాలక్షేపం చేసిన కెసిఆర్

**మంత్రి వివేక్ ఘాటు విమర్శలు**

**సిద్దిపేట,జూన్11(ఆర్ఎన్ఎ) :**

కేసీఆర్ హయాంలో ఇష్టమొచ్చినట్లుగా అప్పులు చేశారని మంత్రి వివేక్ వెంకటస్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శిలాఫలకాలు వేయడమే తప్ప.. నిధులు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. గురువారం అక్బర్‌పేట భూంపల్లి మండలం నగరం రామలింగేశ్వర ఫంక్షన్ హాల్లో లబ్దిదారులకు కల్యాణలక్ష్మి షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడారు. కాంగ్రెస్‌ది పేదల ప్రభుత్వమని వ్యాఖ్యానించారు. సిద్దిపేటకు పదివేల ఇళ్లు ఇచ్చామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు 50 శాతం వరకు స్లాబ్ లెవల్‌కు వచ్చాయని మంత్రి వివేక్ వెంకటస్వామి వివరించారు. ఎవరైనా ఇళ్లు లేని వారు కట్టుకుంటామని చెబితే.. ఇందిరమ్మ ఇళ్లను ఇస్తామని స్పష్టం చేశారు. 200 యూనిట్ల కరెంట్ ఫ్రీగా ఇస్తున్నామని వెల్లడించారు. రూ.300 కోట్లు తెలంగాణ ఆర్టీసీకి కేటాయించామని వివరించారు. సిద్దిపేట జిల్లాకు కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. అర్హులైన వారికి కొత్త పింఛన్లు ఇస్తున్నామని అన్నారు. స్కూల్ పిల్లలకు ఫ్రీ బ్రేక్‌ఫాస్ట్, ఇంటర్‌మీడియట్ విద్యార్థులకి మధ్యాహ్న భోజనం ఫ్రీగా అందజేస్తున్నామని అన్నారు. రెండు రోజుల్లో ధాన్యం మొత్తం కొనుగోలు చేస్తామని కలెక్టర్ అన్నారని చెప్పారు. రాష్ట్రంలో సరిపోయినంత యూరియా ఉందని.. కొరతలేదని చెప్పుకొచ్చారు. ఎకరాకు రెండు బస్తాల యూరియా రైతన్నలకు ఇస్తామని మంత్రి వివేక్ వెంకటస్వామి

# ఇడి కోర్టుకు రాజ్ కసిరెడ్డి

**లిక్కర్ స్కాంతో రూ.195 కోట్ల నష్టం**

**అమరావతి,జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

ఏపీ లిక్కర్ స్కాం కేసులో ఏపీ బేవరెజస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసు దేవా రెడ్డి, రాజ్‌కసి రెడ్డిలని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన అనంతరం ఈడి కోర్టులో హాజరు పరిచారు. అయితే, ఈకేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏపీ ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, వాసుదేవరెడ్డి తన అధికారిక హోదాను ఉపయోగించి అధిక ధరలకు ముందస్తుగా నిర్ణయించిన సంస్థలకు మద్యం రవాణా టెండర్లు కట్టబెట్టారని ఈడీ అధికారులు గుర్తించారు. ఈ స్కాంలో రాజ్ కసిరెడ్డి, వాసుదేవా రెడ్డికి బంధువులకు చెందిన రూ.441.63 కోట్ల ఆస్తులను ఈడీ ఇప్పటికే అటాచ్ చేసిన విషయం తెలిసిందే. అలాగే, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుకి సంబంధించిన హైదరాబాద్ నివాసంలో ఈడీ అధికారులు గురువారం సోదాలు జరిపారు. తనిఖీల అనంతరం కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. రూ.195 కోట్ల మద్యం రవాణా కుంభకోణానికి పాల్పడి, మనీలాండరింగ్‌కి ఆయన పాల్పడినట్లు గుర్తించారు. అనంతరం బేవరేజెస్ కార్పొరేషన్, ఎక్సైజ్ శాఖ రికార్డులను ఈడీ అధికారులు పరిశీలించారు. ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీసు అధికారిగా ఉన్న వాసుదేవ రెడ్డిని వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆయనను రాష్ట్రానికి డిప్యుటేషన్‌పై ఉద్దేశ పూర్వకంగానే తీసుకువచినట్లు గుర్తించారు. ఆయా కంపెనీలకు ఆర్డర్ ఇవ్వాలంటే, ప్రతి కేసుకు రూ.200 నుంచి రూ.250లు కమిషన్ రూపంలో ఆయన తీసుకున్నట్లు ఈడీ అధికారులు గుర్తించారు.

# ఎపి నలుగురు రాజ్యసభ అభ్యర్థుల ఏకగ్రీవం

**పోటీలో మరెవరూ లేకపోవడంతో ప్రకటన**

**అమరావతి, జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీ చేసిన నలుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఎన్నికల సంఘం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. రాజ్యసభ సభ్యులుగా భాష్యం రామకృష్ణ, సానా సతీష్, చింతకాయల విజయ్, లింగమనేని రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. నామినేషన్ల పరిశీలన అనంతరం ఇతర అభ్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవడంతో ఎన్నిక అవసరం లేకుండానే వీరి ఎన్నిక ఖరారైంది. రాజ్యసభ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణకు నిర్ణయించిన గడువు ముగియడంతో, మిగిలిన అభ్యర్థులందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాలుగు రాజ్యసభ స్థానాలు భర్తీ అయ్యాయి. కొత్తగా ఎన్నికైన సభ్యులు త్వరలోనే రాజ్యసభ సభ్యులుగా బాధ్యతలు స్వీకరించనున్నారు. వీరి ఎన్నికపై ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# గురుకుల విద్యలో మరో విప్లవాత్మక అడుగు

**అణగారిన వర్గాల విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యే లక్ష్యం**

**డిగ్రీ కళాశాలలకు యజీసీ స్కేలు**

**కొత్త కోర్సులు, 9 కొత్త సీఓఈలు, ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సాయం**

**టీజీఎస్‌డబ్ల్యూఆరఈఐఎస్ మడో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో కీలక నిర్ణయాలు**

**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**హైదరాబాద్, జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, ప్రపంచ స్థాయి విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను సామాజిక మార్పుకు ప్రధాన ఆయుధంగా భావిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూఆరఈఐఎస్) మడవ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశం గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ విద్య, ఉపాధ్యాయ సంక్షేమం, ఉన్నత విద్య అవకాశాల విస్తరణకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను బోర్డు ఆమోదించింది. డిగ్రీ కళాశాలల నిర్వహణ కోసం ప్రత్యేక పరిపాలనా విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు యజీసీ వేతన స్కేలు అమలుపై సానుకూల నిర్ణయం. తీసుకున్నారు. డిగ్రీ కళాశాలలకు న్యాక్ గుర్తింపు సాధించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు. ఉన్నత విద్య కోసం దేశ, విదేశీ విశ్వవిద్యాలయాలకు వెళ్లే ఎస్సీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సహాయం అందించేందుకు ఆమోదం లభించింది. 9వ తరగతి నుంచే నీట్, జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు మరో 9 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించాలని నిర్ణయం. క్రాఫ్ట్ టీచర్లు, ఆర్ట్ టీచర్లను టీజీటీలుగా గుర్తించే ప్రతిపాదనకు ఆమోదం. సెలవు రోజుల్లో విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు 'ఫోన్ మిత్ర' సౌకర్యం ఏర్పాటు చేయాలని నిర్ణయం. రాష్ట్ర కార్యాలయంలో భర్తీ చేసే పోస్టులకు రోస్టర్ విధానం అమలు చేయాలని తీర్మానం. భవిష్యత్ ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని డిగ్రీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయం. హైదరాబాద్‌లో టీజీఎస్‌డబ్ల్యూఆరఈఐఎస్ ఆధ్వర్యంలో ఫార్మసీ కళాశాల స్థాపనకు సూత్రప్రాయ ఆమోదం. గురుకుల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఫౌండేషన్ సెంటర్లను బలోపేతం చేయడం, అదనపు సబ్జెక్ట్ నిపుణులను నియమించడం. క్రీడలు, వృత్తి విద్య అభివృద్ధి కోసం స్పోర్ట్స్ కోచ్‌లు, వొకేషనల్ లెక్చరర్ల సేవలను కొనసాగించడం.డిగ్రీ విద్యార్థుల్లో విద్యా ఏకాగ్రత పెంపు కోసం మొబైల్ ఫోన్ వినియోగంపై అమలులో ఉన్న నిబంధనలను కొనసాగించడం. విద్యార్థుల పోషకాహార ప్రమాణాలు మెరుగుపరిచేందుకు అన్ని గురుకులాల్లో ఉమ్మడి మెనూ విధానాన్ని అమలు చేయడం. పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల పారితోషికాలను పెంచేందుకు ఆమోదం. 133 విద్యాసంస్థలకు సొంత భవనాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్న 133 గురుకుల విద్యాసంస్థలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా చర్చించాలని బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ తీర్మానించింది. విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్య ద్వారానే సామాజిక సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల పిల్లలు ప్రపంచ స్థాయి విద్యను అందుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గురుకుల విద్యా వ్యవస్థను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, ఉన్నత విద్య అవకాశాల విస్తరణ, సాంకేతిక విద్య ప్రోత్సాహానికి మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేష్ ధోత్రే, బోర్డు ఆఫ్ గవర్నర్ కౌన్సెల్ సభ్యులు ప్రొఫెసర్ కాశీం,టీజీఎస్‌డబ్ల్యూఆరఈఐఎస్ కార్యదర్శి (ఎఫఏసీ) కంభంపాటి శారద, ఎఉుచిఖీఇమా కార్యదర్శి సీతాలక్ష్మి, టీజీఆరఈఐఎస్ కార్యదర్శి డాక్టర్ జి. ఉషారాణి, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కార్యదర్శి అభిలాష అభినవ్, ప్రొఫెసర్ డీఎసఆర్ రాజేందర్ సింగ్, ఓఎస్‌డీ వై.జె. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగానే డిఎస్సీ నియామకాలు

**'సర్టిఫికెట్ వెరిఫికేషన్' పై కనీస అవగాహన లేని జగన్**

**ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**

**అమరావతి,జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

పారదర్శకంగా జరిగిన డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో కూడా వైఎస్ జగన్ గొడ్డలి రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు. వైసీపీ నేతలకు 'సర్టిఫికెట్ వెరిఫికేషన్' అంటే ఏమిటో కూడా కనీస అవగాహన లేదని టీడీపీ ఎమ్మెల్సీ ఎద్దేవా చేశారు. వైసీపీ తమ రాజకీయ విద్రోహ కార్యకలాపాల కోసం నిరుద్యోగ యువతను వాడుకుంటోందని విమర్శించారు. గురువారం రాజధాని అమరావతిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. 'నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు' అన్న చందంగా జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఆరోపణను ఆధారాలతో సహా నిరూపిస్తుంటే.. జగన్ కళ్లున్నా చూడలేని కబోదిలా మాట్లాడుతున్నారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. వైసీపీ ముఠా కంటే తీవ్రవాదులు, ఉగ్రవాదులే నయమని.. వారి కంటే దారుణంగా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది సెప్టెంబర్ 15వ తేదీన అభ్యంతరాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించిన తర్వాతే డీఎస్సీ '÷నైల్ సెలక్షన్ లిస్ట్' విడుదల చేశామని గుర్తు చేశారు. ఎస్సీఈఆర్టీ నిపుణుల ప్రత్యేక భద్రత నడుమ మొత్తం ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని వివరించారు. సమాచార వ్యవస్థ లేని రోజుల్లో ఆఫీసుల వద్ద రిజల్ట్స్ నోట్స్ పెట్టే వారని.. కానీ నేడు అంతా ఆన్‌లైన్‌లో స్పష్టంగా ఉందన్నారు. వైసీపీ హయాంలో దొంగ సర్టిఫికెట్లతో అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి వివరించారు. ఇంటర్ కాలేజియేట్ క్రికెట్ పోటీల్లో కేవలం పాల్గొన్న వారికి దొంగ సర్టిఫికెట్లతో సచివాలయ ఉద్యోగాలు కట్టబెట్టారని విమర్శించారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడ గురించి తెలియకుండా వైఎస్ జగన్ సచివాలయ ఉద్యోగాలు ఇచ్చారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగాల్లో క్రీడాకారులకు న్యాయం చేశానని జగన్ సిగ్గు లేకుండా అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా దేశవ్యాప్తంగా ఆమోదించిన 65 ఆటల జాబితానే పోర్టల్‌లో ఉంచామని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి వివరించారు. అందులో కూటమి ప్రభుత్వం సొంతంగా చేర్చిన ఆట ఒక్కటి కూడా లేదన్నారు. యాదయ్య అనే క్రీడాకారుడు సరైన సర్టిఫికెట్స్ సమర్పించ లేదు.. ఆ విషయమే అతడు గ్రీవెన్స్‌లో కూడా ఒప్పుకున్నారని వివరించారు. డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న బొంత రోశయ్య అనే వ్యక్తిపై ఫోన్ నెంబర్‌తో సహా ఎఫ్ఐఆర్ నమోదైందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తెలిపారు. వ్యవస్థలను మేనేజ్ చేసే వైఎస్ జగన్‌కు..7 ఏళ్ల లోపు శిక్ష పడే కేసుల్లో నోటీసులు ఇచ్చి వివరణ తీసుకుంటారనే కనీస చట్ట పరిజ్ఞానం కూడా లేదా? అంటూ వైసీపీ అధినేతను ఆయన ప్రశ్నించారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన జగన్మోహన్ రెడ్డి.. నేడు అవినీతికి వ్యతిరేకంగా పోరాడతాననడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ÷ూజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డీఎస్సీ స్కామ్‌పై చర్చించే దమ్ము వైఎస్ జగన్‌కు ఉందా? అని సవాల్ విసిరారు. కూనా రవికుమార్, భరత్‌లపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని మొన్ననే వైసీపీకి ఛాలెంజ్ చేశామని గుర్తు చేశారు. దమ్ముంటే ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సవాల్ విసిరారు.

# రొట్టెల పండుగకు భారీగా ఏర్పాట్లు

**మంత్రి పి. నారాయణ వెల్లడి**

**నెల్లూరు, జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

జిల్లాలోని బారా షహీద్ దర్గాలో నిర్వహించే రొట్టెల పండుగకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ వెల్లడించారు. పండుగ సందర్భంగా ఏర్పాట్లపై గురువారం నెల్లూరులో మంత్రి నారాయణ సమీక్ష నిర్వహించారు. జూన్ 24 నుంచి 30వ తేదీ వరకు బారా షహీద్ దర్గాలో రొ÷-టటెల పండగ జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఈ పండగకు దేశ విదేశాల నుంచి 16 లక్షల నుంచి 20 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. మతసామరస్యానికి ప్రతీకగా ఈ రొ÷-టటెల పండుగ జరుపుకుంటారని పేర్కొన్నారు. బారా షహీద్ దర్గాకు 415 సంవత్సరాల చరిత్ర ఉందని గుర్తు చేశారు. రొ÷-టటెలు పట్టుకుంటే కోరిన కోర్కెలు తీరతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వసిస్తారని చెప్పారు. అందుకే ప్రతీ ఏడాది భక్తుల రద్దీ అంతకంతకు పెరుగుతోందన్నారు. క్తులకు తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్తు సరఫరా, వాహనాల పార్కింగ్ తదితర ఏర్పాట్లపై చర్చించారు. అలాగే సీసీ టీవీ కెమెరాలు, డ్రోన్లతో నిఘాపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 24వ తేదీ లోపు ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో నెల్లూరు గ్రామీణ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వక్ఫ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌తోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇడి సోదాలతో జగన్‌లో వణుకు

**అందుకే డైవర్షన్ పాలిటిక్స్**

**చింతకాయల విజయ్ విమర్శలు**

**అమరావతి, జూన్ 11 (జై భీమ్ న్యూస్) :**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టిడిపి రాజ్యసభ అభ్యర్థి చింతకాయల విజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈడీ అధికారుల సోదాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే అసత్య ఆరోపణలతో జగన్ మీడియా ముందుకు వచ్చారని ధ్వజమెత్తారు. జగన్ పీఏ సహా అనుచరగణమంతా ఈడీ సోదాల్లో అడ్డంగా దొరుకుతుండటంతో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీశారని ఎద్దేవా చేశారు. గురువారం అమరావతిలో విజయ్ మీడియాతో మాట్లాడారు. ఈడీ సోదాలతో అసలు సూత్రధారి జగన్‌కు వెన్నులో వణుకు మొదలైందని విజయ్ విమర్శించారు. ఈడీ తన దాకా వస్తుందని.. ఆయనకు భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. కాక్రోచ్‌లు వచ్చేది జగన్ కోసమేనని సెటైర్లు గుప్పించారు. జెన్ జీ, జెన్ ఆల్ఫాతో ఉండటంతోనే.. గత ఎన్నికల్లో 11సీట్లకు గొడ్డలి పార్టీని ప్రజలు పరిమితం చేశారని విమర్శించారు. వెన్నుపోటు, గొడ్డలి పార్టీ, కోడి కత్తి, డైవర్షన్ రాజకీయాలకు ప్యాంటు, షర్టు వేస్తే అది జగన్‌లాగా ఉంటుందని సెటైర్లు గుప్పించారు. చంద్రబాబు, లోకేశ్‌లు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన బాధ్యతను నిర్వర్తిస్తామని చెప్పుకొచ్చారు. టీడీపీలో బీసీలకు ఎప్పుడూ న్యాయం జరుగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీకి ప్రయోగాలు కొత్త కాదని.. పార్టీ ఐడియాలజీని ముందుకు తీసుకెళ్తామని చింతకాయల విజయ్ పేర్కొన్నారు.


జై భీమ్ TV
జ్ఞనం మా ఆయుధం
సమాజమే మా ధ్యేయం
“విద్యను అలవరచ్చుకోండి,
సంఘటితమవండి,
పోరాడండి”
- డా. బి.ఆర్. అంబేడ్కర్
హృదయపూర్వక
జన్మదిన
శుభాకాంక్షలు
జన్మదిన
శుభాకాంక్షలు
డాక్టర్ బరిగెల శివ గారికి
జై భీమ్ టీవీ ఫౌండర్ & చైర్మన్
మీ జీవితం మరింత ఉజ్వలంగా ఉండాలిలి.
ఆరోగ్యం, ఆయురారోగ్యాలు, ఆనందం, శాంతి, విజయాలు మీ వెంటే ఉండాలి.
మీ ఆశయసాధన ప్రయాణం మరింత శక్తివంతంగా కొనసాగాలి.
జై భీమ్ !
జై భారత్ !!

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE


## చిరంజీవి 'మెగా158' పొల్లాచ్చి షెడ్యూల్ పూర్తి



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా, యువ దర్శకుడు బాబీ కొల్లి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం చవీవస్త్రు158. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా తమిళనాడులోని పొల్లాచ్చిలో చేపట్టిన కీలక షెడ్యూల్ విజయవంతంగా పూర్తయింది. ఈ విషయాన్ని దర్శకుడు బాబీ కొల్లి గురువారం తన ఎక్స్ ఖాతా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ షెడ్యూల్‌లో కొన్ని అద్భుతమైన సన్నివేశాలను చిత్రీకరించినట్లు ఆయన తెలిపారు."పొల్లాచ్చిలో చవీవస్త్రు158కు సంబంధించిన ఒక ఎలక్ట్రిఫైయింగ్ షెడ్యూల్ విజయవంతంగా పూర్తయింది. కొన్ని అద్భుతమైన సన్నివేశాలు చాలా అందంగా రూపుదిద్దుకుంటున్నాయి. మరిన్ని ఉత్తేజకరమైన అప్‌డేట్‌లు రాబోతున్నాయి" అని బాబీ తన పోస్టులో పేర్కొన్నారు. గత వారమే ప్రారంభమైన ఈ షెడ్యూల్‌లో మెగాస్టార్ చిరంజీవితో పాటు ప్రధాన తారాగణం పాల్గొని కీలక సన్నివేశాల చిత్రీకరణలో పాల్గొన్నారు. ఈ సినిమా ద్వారా మలయాళ యువ నటి అనశ్వర రాజన్ తెలుగు తెరకు పరిచయం కాబోతున్నారు. ఇటీవల చిత్ర నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ ఆమెను ప్రాజెక్టులోకి స్వాగతిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే.బ్లాక్‌బస్టర్ హిట్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో చవీవస్త్రు158పై మెగా అభిమానుల్లో, సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కె నారాయణ నిర్మిస్తున్నారు. స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండగా, 'జైలర్', 'డాకు మహరాజ్' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో గుర్తింపు పొందిన ప్రముఖ సినిమాటోగ్రాఫర్ విజయ్ కార్తీక్ కన్నన్ కెమెరా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కొల్లా అవినాష్ ఆర్ట్ డైరెక్టర్‌గా, ఆంటోనీ రూబెన్ ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.గతేడాది చిరంజీవి పుట్టినరోజున ఈ సినిమాను అధికారికంగా ప్రకటించారు. ఈ పాత్ర కోసం మెగాస్టార్ ఎంతగా శ్రమిస్తున్నారో తెలియజేస్తూ ఇటీవల జిమ్‌లో కసరత్తులు చేస్తున్న వీడియోను పంచుకున్నారు. 'పరిమితులను అధిగమించడానికి ప్రతిరోజూ ఒక కొత్త అవకాశం. చవీవస్త్రు158 కోసం నా ప్రియమైన బాబీతో మరో చిరస్మరణీయ ప్రయాణానికి సిద్ధమవుతున్నాను' అని ఆ వీడియోకు క్యాప్షన్ జోడించారు. సినిమా ప్రకటన పోస్టర్‌లో గొడ్డలితో పగిలిన గోడ, రక్తపు మరకలతో పాటు 'ది బ్లేడ్ దట్ సెట్ ది బ్లడీ బెంచ్‌మార్క్' అనే ట్యాగ్‌లైన్ ఉండటం సినిమా ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందో సూచించింది. తదుపరి షెడ్యూల్, ఇతర నటీనటుల వివరాలపై త్వరలోనే స్పష్టత రానుంది.

## ఒకప్పుడు పార్లే జి బిస్కెట్లు తిని కడుపు నింపుకున్నాడు... ఇవాళ బాలీవుడ్ స్టార్!

బాలీవుడ్‌లో విలక్షణ నటుడిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న రాజ్‌కుమార్ రావు, ఈ స్థాయికి చేరుకోవడానికి ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారు. కెరీర్ ప్రారంభంలో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, అవమానాలను ఎదుర్కొన్నట్లు ఆయన తాజాగా వెల్లడించారు. నటనపై మక్కువతో ముంబైకి వచ్చిన కొత్తలో తన బ్యాంకు ఖాతాలో కేవలం 18 రూపాయలు మాత్రమే ఉండేవని, ఒకే ఒక్క పార్లే-జి బిస్కెట్ ప్యాకెట్‌తో రోజంతా గడిపిన సందర్భాలు ఉన్నాయని ఆయన గుర్తుచేసుకున్నారు.తన కష్టకాలంలో ఫిల్మ్ స్కూల్ స్నేహితులు అండగా నిలిచారని రాజ్‌కుమార్ తెలిపారు. నటన తప్ప తనకు మరో 'ప్లాన్ బి' ఎప్పుడూ లేదని, నటుడు కావాలన్న బలమైన సంకల్పంతోనే ముంబైలో నిలదొక్కుకున్నానని చెప్పారు. అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న సమయంలో తన రూపంపై అనేక విమర్శలు ఎదుర్కొన్నట్లు కూడా ఆయన పేర్కొన్నారు. "మీరు పొడవుగా లేరు, మీ శరీరాకృతి సరిగా లేదు, కనుబొమ్మల ఆకృతి కూడా బాగాలేదు" అంటూ తనను తిరస్కరించేవారని, ఆ సమయంలో "మరి నటన సంగతేంటి?" అని తాను ప్రశ్నించేవాడినని ఆనాటి చేదు అనుభవాలను పంచుకున్నారు.గురుగ్రామ్‌లో జన్మించిన రాజ్ కుమార్ రావు, ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో శిక్షణ పొందారు. 2010లో 'లవ్ సెక్స్ ఔర్ ధోకా' చిత్రంతో సినీ అరంగేట్రం చేసిన ఆయన, 'కై పో చే!', 'షాహిద్' వంటి సినిమాలతో విమర్శకుల ప్రశంసలు అందుకున్నారు. 'షాహిద్' చిత్రానికిగానూ ఆయన జాతీయ అవార్డును సైతం గెలుచుకున్నారు. 2018లో విడుదలైన 'స్త్రీ' సినిమాతో కమర్షియల్ హీరోగా ఎదిగిన రాజ్ కుమార్, ఇటీవలి వచ్చిన 'స్త్రీ 2'తో తన మార్కెట్‌ను మరింత సుస్థిరం చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన 'ప్రహార్', సౌరవ్ గంగూలీ బయోపిక్ 'దాదా', 'రఫ్తార్' వంటి చిత్రాల్లో నటిస్తున్నారు.





## దర్శకుడి ఆరోపణలపై స్పందించిన నటి వరలక్ష్మీ శరత్‌కుమార్

**రేపు విడుదల అవుతున్న వరలక్ష్మి 'పోలీస్ కంప్లైంట్' చిత్రం**

**ప్రమోషన్స్ కు వరలక్ష్మి సహకరించలేదన్న దర్శకుడు**

**అవసరమైనప్పుడల్లా తాను అందుబాటులో ఉన్ననన్న వరలక్ష్మి**

తనపై దర్శకుడు సంజీవ్ మేగోటి చేసిన ఆరోపణలను నటి వరలక్ష్మీ శరత్‌కుమార్ తిప్పికొట్టారు. ఆయన దర్శకత్వంలో ఆమె నటించిన 'పోలీస్ కంప్లైంట్' చిత్రం జూన్ 12న విడుదలవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్ కు వరలక్ష్మి సహకరించలేదని, డబ్బులు తీసుకొని కూడా ఇంటర్వ్యూలు ఇవ్వకపోవడం వల్ల భారీ నష్టం వాటిల్లిందని దర్శకుడు ఇటీవల ఆరోపించారు.ఈ వివాదంపై వరలక్ష్మి స్పందిస్తూ... చిత్ర బృందానికి అవసరమైనప్పుడల్లా తాను అందుబాటులోనే ఉన్నానని, సినిమాకు సంబంధించిన వేడుకల్లో పాల్గొన్నానని స్పష్టం చేశారు. వేదికపై దర్శకుడు ఏం మాట్లాడారో తనకు పూర్తిగా తెలియదన్నారు. కొన్ని విషయాల్లో తనకంటూ సొంత అభిప్రాయాలు ఉంటాయని, అందుకే చిత్రబృందం చేస్తున్న ఆరోపణల గురించి బహిరంగంగా చర్చించి వివాదాన్ని పెద్దది చేయడం ఇష్టం లేదని తెలిపారు. తాను అందరిలా ఆరోపణలు చేయలేనని పేర్కొన్నారు. తన పని తాను చూసుకుంటూ ముందుకు వెళతానని ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన నోట్ ద్వారా స్పష్టం చేస్తూ ఈ వివాదానికి చెక్ పెట్టే ప్రయత్నం చేశారు